**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.21.12.2018.**

**బ్యాటరీలు మరియు రాడ్డులు దొంగిలించిన ఇద్దరు నిందితులకు జైలు శిక్ష విధించిన న్యాయస్థానం**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెంబు.395,416/2018 సెక్షన్ 457, 380, 379 ఐ.పి.సి.** కేసులలో నిందితులైన ఇబ్రహీంపట్నం, కొండపల్లికి చెందిన 1) నూతి వెంకటేష్(20), 2) యార్లగడ్డ మురళీ కృష్ణ(24)లపై ది.21.12.2018న 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున రెండు కేసులలో నిందితులకు ఒక్కొక్కరికి నాలుగు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

**క్రైం.నెంబు.395/2018 సెక్షన్ 457, 380 ఐ.పి.సి.** కేసుకు సంబంధించి ఇబ్రహీంపట్నం, గుంటుపల్లికి చెందిన వాడిగ నూకరాజు అను అతను ఇబ్రహీంపట్నం సెంటర్‌లో ఆటో ఎలక్ట్రికల్ షాపును నడుపుతుండగా ది.30.07.2018న షాపుకు సాయంత్రం 6.30 గంటలకు తాళాం వేసి తిరిగి మరుసటి రోజు ఉదయం 9.30 గంటల సమయంలో షాపును తీయడానికి వెళ్ళగా షాపు తాళాంను పై నిందితులిద్దరు రాత్రి సమయంలో విరగకొట్టి షాపులోని ట్రాక్టర్‌కు సంబందించిన వస్తువులను దొంగిలించడం జరిగింది.

**క్రైం.నెంబు.416/2018 సెక్షన్ 379 ఐ.పి.సి.** కేసుకు సంబంధించి విజయవాడ, సత్యన్నారాయణపురంకు చెందిన యద్దు లాల్ భహదూర్ శాస్త్రి అను అతను కొండపల్లి ఎ.పి.హెచ్.యమ్.ఇ.ఎల్‌లో అసిస్టెంట్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేయుచుండగా ది.18.08.2018న ఉదయం తన పనిచేస్తున్న కంపినీలోని కొన్ని ఇనుప రాడ్డులను పై నిందితులలో నూతి వెంకటేష్ మరో వ్యక్తి కలసి దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన దొంగతనంపై భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ ఆర్.శ్రీను గారు కేసు నమోదు చేసి, దర్యాప్తు నిమిత్తం సిసిఎస్ పోలీసు వారికి పంపగా సిసిఎస్ ఎస్.ఐ శ్రీ టి.శ్రీనివాస్ దర్యాప్తులో భాగంగా రెండు కేసులలో నిందితులైన ఇబ్రహీంపట్నం, కొండపల్లికి చెందిన 1) నూతి వెంకటేష్(20), 2) యార్లగడ్డ మురళీ కృష్ణ(24)లను అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసులకు సంబంధించి నిందితులైన ఇబ్రహీంపట్నం, కొండపల్లికి చెందిన 1) నూతి వెంకటేష్(20), 2) యార్లగడ్డ మురళీ కృష్ణ(24)లు న్యాయ స్థానంలో నేరం ఒప్పుకున్నందున 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి యు.ఇందిరాప్రియదర్శిని గారు, ది.21.12.18న నిందితులకు రెండు కేసులలో నాలుగు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---